# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in   ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 110   గుంటూరు, మంగళవారం   30-12-2025   పేజీలు : 4   వెల. 2 /-




## ఏపీలో కొత్తగా మూడు జిల్లాలు...

# కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం





**అమరావతి, డిసెంబర్ 29 క్రైమ్ కౌంటర్ న్యూస్):** సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. దాదాపు 24 అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్ మీడియాకు వెల్లడించారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు ఇప్పటికే ఉన్న జిల్లాల్లో పలు మార్పులు చేశారు. అలాగే డివిజన్లు, మండలాలను మార్చడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఏపీ కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయాలు ఏంటో తెలుసుకుందాం.

**ఏపీలో కొత్తగా మూడు జిల్లాలు**

గత ప్రభుత్వం జిల్లాల విభజన సరిగ్గా చేపట్టలేదని ఆరోపిస్తున్న కూటమి ప్రభుత్వం.. పునర్విభజనలో భాగంగా కొత్తగా మూడు జిల్లాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 29 జిల్లాల బదులు 28 జిల్లాలకే పరిమితం చేయాలని చూస్తోంది. ప్రకాశం జిల్లాలోని మార్కాపురంను జిల్లాగా ఏర్పాటు చేస్తామని గత ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటును కేబినెట్ ఆమోదించింది. మార్కాపురం, గిద్దలూరు, కనిగిర, యర్రగొండ పాలెం కలిపి ఒక జిల్లాగా త్వరలో ఏర్పాటు చేయనున్నారు. కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటుకు ముందడుగు వేయగా.. ఇక అన్నమయ్య జిల్లా పేరును అలాగే ఉంచగా.. మదనపల్లెను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయనున్నారు. రాజంపేట కేంద్రంగా జిల్లా కోసం ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగుతు న్నాయి. రాయచోటినే కొనసాగించా లంటూ అక్కడ కూడా ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రాయచోటి కాకుండా మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక బనగానపల్లె, అడ్డరోడ్లను డివిజన్లుగా ఏర్పాటు చేయనుండగా. పెనుగొం డను వాసవీ పెనుగొండగా మార్చాలని నిర్ణయిం చారు. అలాగే విశాఖలో ఆస్పత్రి నిర్మాణానికి భూమి కేటాయించారు. జనవరి 1 నుంచి ఈ మార్పులు అమల్లోకి తీసుకురానున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

**మంత్రి భావోద్వేగం**

రాయచోటి నుంచి జిల్లా కేంద్రం తరలిపోవడంపై మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. కేబినెట్ మీటింగ్‌లోనూ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కన్నీళు పెట్టుకున్నారు. మంత్రిని సీఎం చంద్రబాబు సముదాయించి రాయచోటి అభివృద్ధిపై భరోసా ఇచ్చారు. కేబినెట్ సమావేశం తర్వాత ఈ అంశంపై మీడియా ప్రశ్నించడంతో మంత్రి మరోసారి కన్నీళ్లు పెట్టుకున్నారు. జిల్లా కేంద్రం మార్పుపై ఏమీ మాట్లాడకుండానే వెళ్లిపోయారు. కేబినెట్ భేటీ అనంతరం సీఎం చంద్రబాబుతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాయచోటిని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని బుజ్జగించిన చంద్రబాబు.. భవిష్యత్‌లో ఇబ్బంది లేకుండా చూస్తానని చెప్పినట్లు తెలుస్తోంది.

## మావోయిస్టులకు మరో బిగ్ షాక్..



**విజయవాడ, డిసెంబర్ 29 క్రైమ్ కౌంటర్ న్యూస్):** మావోయిస్టులకు మరో బిగ్ షాక్ తగిలింది. పటమట, పెనమలూరు పోలీసులకు చిక్కిన మావోయిస్టు నిందితుల రిమాండ్ ఈ రోజు(సోమవారం) ముగియాల్సి ఉంది. అయితే, మావోయిస్టులను మరింత సమగ్రంగా విచారించాలని పోలీసులు భావించారు. ఈక్రమంలో మావోల రిమాండ్ పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయాధికారి ఎదుట హాజరు పరిచారు పోలీసు అధికారులు. ఈ నేపథ్యంలో మావోయిస్టులకు 12వ తేదీ వరకు రిమాండ్ పొడిగించారు న్యాయాధికారి. ప్రస్తుతం నెల్లూరులోని కేంద్ర కారాగారంలో, రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా మావోయిస్టులు ఉన్నారు. వీరిని రిమాండ్‌లోకి తీసుకుని సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసులు అనుకున్నారు. మావోయిస్టులను విచారిస్తే మరికొన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పోలీసులు చెబుతున్నారు.

## మందుబాబులకు ఇక డబుల్ కిక్కే..



**అమరావతి, డిసెంబర్ 29 క్రైమ్ కౌంటర్ న్యూస్):** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. న్యూ ఇయర్ సెలబ్రేషన్లను దృష్టిలో ఉంచుకుని మద్యం దుకాణాలు, బార్ల కార్యకలాపాల వేళలను పొడిగిస్తూ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయం ప్రకారం డిసెంబర్ 31, జనవరి 1వ తేదీల్లో అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం విక్రయాలకు అనుమతి ఇచ్చింది. ఈ వెసులుబాటు బార్లు, ఇన్-హౌస్ లైసెన్సులు, ఈవెంట్ పర్మిట్ లైసెన్సులకు కూడా వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అదేవిధంగా, ఏపీ టూరిజం ఆధ్వర్యంలో ఉన్న లైసెన్సులకు కూడా ఈ సమయాన్ని వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ లైసెన్సుల కింద పనిచేసే యూనిట్లకు డిసెంబర్ 31, జనవరి1 తేదీల్లో రాత్రి 1గంట వరకు మద్యం విక్రయాలకు అనుమతి ఇచ్చినట్లు వెల్లడించింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా మెమోను జారీ చేసింది. ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ ఈ నిర్ణయానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో పర్యాటకులు, ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఏపీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, మద్యం షాపుల వేళలు పొడిగించినప్పటికీ చట్టం, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాల్సిందేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. పోలీస్ శాఖ సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకలను సురక్షితంగా, నియమ నిబద్ధతతో జరుపుకోవాలని ప్రభుత్వం ప్రజలకు సూచించింది.

## మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్..



**అమరావతి, డిసెంబర్ 29 క్రైమ్ కౌంటర్ న్యూస్):** జంగారెడ్డి గూడెంలో కల్తీ సారా తాగి 29 మంది చనిపోయిన ఘటన ముమ్మాటికీ జగన్ రెడ్డి హత్యలేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనంతా కల్తీ, దోపిడీ, అవినీతే.2019-24 మధ్య కాలంలో జరిగినన్ని అక్రమాలు ప్రపంచంలో ఎక్కడా ఏ నాయకుడూ చేసి ఉండడు. మద్యం వ్యాపారం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. అడ్డగోలుగా రేట్లు పెంచి ప్రజల్ని కల్తీకి అలవాటు చేశారు. దీంతో ధరల బాదుడుతో ప్రజలు నాటు సారాకు అలవాటు పడ్డారు. అక్కడ సారా వ్యాపారం చేసింది కూడా వైసీపీ నేతలేనన్నారు.సోమవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి కొల్లు రవీంద్ర.. 'జగన్ రెడ్డి పాలనలో జరిగిన అక్రమాలన్నీ విచారణలో బయటకొస్తున్నాయి. జంగారెడ్డి గూడెంలో 29 మంది పేద కుటుంబాలను నాశనం చేశాడు. కల్తీ సారా వలనే ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు చెబుతుంటే.. కనీసం విచారణ కూడా జరపలేదు. పైగా అవన్నీ సాధారణ మరణాలేనని, నెలకు సగటున 90 మంది వరకు చనిపోతున్నారంటూ అసెంబ్లీలో సమాధానం చెప్పడం జగన్ రెడ్డి నీతి మాలిన రాజకీయానికి నిదర్శనం. నాటి కేసును మసిపూసి మారేడు కాయ చేయాలని జగన్ రెడ్డి ప్రయత్నించినప్పటికీ.. సిట్ విచారణలో అన్నీ బయట కొస్తున్నాయి' అని అన్నారు.

2లో

## జిల్లాల పునర్వ్యవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్

**అమరావతి, డిసెంబర్ 29 క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన (సోమవారం) మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాకు వెల్లడించారు. గత 18 నెలలుగా ఏపీలో సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు.

వైసీపీ హయాంలో జారీ చేసిన జీవోలు ప్రజలకు ఓపెన్ డొమైన్‌లో అందుబాటులో ఉండేవి కావని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో పారదర్శక పాలన అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు నిర్వహించిన కేబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చ జరిగిందని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నామని, రూ.41 కోట్ల రుణాలపై వడ్డీ మాఫీకి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పుకొచ్చారు. అలాగే స్మార్ట్ మీటర్లను ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్.

**17 జిల్లాల్లో మార్పులు..**

జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ఈ సమావేశంలో కీలక చర్చ జరిగిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. మొత్తం 26 జిల్లాల్లో 17 జిల్లాల్లో మార్పులు చేస్తున్నామని, మిగిలిన

2లో



## వైసీపీకి మరో బిగ్ షాక్..



**విజయనగరం, డిసెంబర్ 29 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీకి మరో గట్టి షాక్ తగిలింది. జగన్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో భారీగా

2లో

## తిరుమల చేరుకున్న రేవంత్ రెడ్డి..



**అమరావతి, డిసెంబర్ 29 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శ్రీనివాసుడి దర్శనార్థం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుమల చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో హైదరాబాదు నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా అధికారులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన రేవంత్ రెడ్డి తిరుమలకు బయలుదేరి వెళ్లారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చం నాయుడు కూడా తిరుమలకి చేరుకున్నారు వీరికి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళి, టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి తదితరులు ఉన్నారు.



## మంతెన కు కీలక పదవి



**అమరావతి, డిసెంబర్ 29 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రముఖ ప్రకృతి వైద్య రంగ నిపుణులు.. డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక

2లో

## మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్..

'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి తీసుకొచ్చిన కల్తీ బ్రాండ్లను నిషేధించి, నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. పొరుగు రాష్ట్రాలతో సమానంగా ధరలు అందుబాటులో ఉంచాం. ప్రజలకు అందుబాటులో ఉండేలా రూ.99 బ్రాండ్లు తీసుకొచ్చాం. అదే సమయంలో మద్యం క్వాలిటీకి ప్రాధాన్యమిచ్చి 13 స్థాయిల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. కల్తీని నిరోధించడం కోసం సురక్ష యాప్ తీసుకొచ్చాం. ప్రతి బాటిల్ ట్రేస్ చేసేలా వ్యవస్థను రూపొందించాం. జగన్ రెడ్డి అక్రమాలన్నీ బయటకొస్తుండడంతో.. కూటమి ప్రభుత్వంపై కుట్రలు చేయాలని ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయారు. గత ఐదేళ్లు ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారు చేసిన అనుభవంతో మళ్లీ తయారు చేసి, ఆ నెపాన్ని ప్రభుత్వంపై వేయాలనుకున్నారు. చివరికి వారే అడ్డంగా దొరికి జైలుపాలయ్యారు. తాజాగా నెల్లూరులో ఒక వృద్ధుడితో ఐదు మద్యం బాటిళ్లు కొనుగోలు చేయించి, అతనికి తెలియకుండా వీడియోలు తీసి, బెల్టు షాపుల కోసం అంటూ సోషల్ మీడియాలో హడావుడి చేశారు. చివరికి కొనుగోలు చేసిన వృద్ధుడే వచ్చి కొంత మంది డబ్బులిచ్చి కొనుగోలు చేయించారని చెప్పడంతో మరో కుట్ర బయటపడింది. రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు జగన్ రెడ్డి అండ్ కో కుట్రలు చేయడం సిగ్గుచేటు. తప్పు చేసినోళ్లను వదిలిపెట్టబోం. తప్పుడు ప్రచారం చేస్తే తాట తీస్తాం' అంటూ వైసీపీ నాయకులకు మంత్రి కొల్లు రవీంద్ర సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

## జిల్లాల పునర్వవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్

9 జిల్లాల్లో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునే ఈ మార్పులు చేపట్టినట్లు వివరించారు. పోలవరం జిల్లాను రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 17 జిల్లాల్లో మొత్తం 25 మార్పులు చేసినట్లు తెలిపారు. గూడురులోని మూడు మండలాలను నెల్లూరు జిల్లాలోకి తీసుకువచ్చినట్లు చెప్పుకొచ్చారు. రంపచోడవరం ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కుంటుపడకుండా ఉండేందుకు, ఒకే పార్లమెంట్ పరిధిలో మూడు జిల్లాలు ఉన్నా కూడా ఈ జిల్లా ఏర్పాటు చేశామని వివరించారు.

## వైసీపీకి మరో బిగ్ షాక్..

చేరారు. సుమారుగా 200 కుటుంబాలు ఫ్యాన్ పార్టీని వదలి పసుపు కండువా కప్పుకున్నాయి. ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ నేతృత్వంలో వీరు టీడీపీలో చేరారు. వీరికి పసుపు కండువా లు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వాన ం పలికారు. ఈ చేరికలు రాజాం నియోజ కవర్గం లో వైసీపీపై తీవ్ర ప్రభావం చూపు తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీపై ఉన్న తీవ్ర అసం తృప్తితోనే వారు టీడీపీలో చేరడానికి కారణంగా తెలుస్తోంది. ఈ చేరికల తో టీడీపీకి స్థానికంగా బలం పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాజాం నియోజకవర్గంలో ఈ వ్యవహారం వైసీ పీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

## క్రోసూరు మాగంటి ఇంట కుటుంబ సభ్యులు కన్నీరు మున్నూరు



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు** క్రోసూరు గ్రామం కు చెందిన యాదవ్ కులం చెందిన మాగంటి అంకంరా కుమారుడు మాగంటి శ్రీనివాసరావు 25 సంవత్సరాలు క్రయశీల సభ్యుడిగా గుండెపోటు కారణంగా మరణించినాడు టిడిపి పార్టీలో చురుకుగా పాల్గొనేవాడు శ్రీనివాసరావు మరణ వార్త తెలిసిన పెద్దకూరపాడు నియోజకవర్గం శాసనసభ్యులైనా శ్రీ భాష్యం ప్రవీణ్ గారు వారి యొక్క తల్లిదండ్రులను ఫోన్లో పరామర్శించారు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మరియు మండల నాయకులు టిడిపి సీనియర్ నాయకులు కాండ్రు కాశయ్య గారు అనుమల వెంకటరామిరెడ్డి గారు నల్లగాల కోటి మన్ను శ్రీనివాసరావు మ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దుద్దుల యోహాన్ చిలకా రవి మన్నెం చంటి హుస్సేన్ తదితరులు సంతాపము తెలిపిన వారిలో ఉన్నారు

## పిల్లి మాణిక్యరావుకు శుభాకాంక్షలు తెలిపిన నందిగం ఆశీర్వాదం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా పిల్లి మాణిక్యరావు కి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం

## మంతెన కు కీలక పదవి

పదవిలో నియమించింది. మంతెన సత్యనారాయణరాజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఏపీ ప్రభుత్వ ప్రకృతి వైద్య సలహాదారుగా మంతెన సత్యనారాయణరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి వైద్యుడిగా మంతెన సత్యనారాయణరాజుకు మంచి పేరుంది. అలాగే ఉండవల్లిలో కరకట్ట వద్ద ప్రకృతి వైద్యశాల ఏర్పాటు చేసి ప్రజలకు మంతెన సత్యనారాయణరాజు సేవలు అందిస్తున్నారు. ప్రకృతి వైద్యంలో మంతెన సత్యనారాయణరాజుకు ఉన్న అనుభవాన్ని ఉపయోగించుకోవాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అందులో భాగంగానే ఏపీ ప్రకృతి వైద్య సలహాదారుడిగా ఆయనను నియమించింది. మంతెన సత్యనారాయణరాజుకు విజయవాడతో పాటు మరో రెండు చోట్ల కూడా ఆరోగ్యాలయం కేంద్రాలున్నాయి. వీటి ద్వారా ప్రకృతి వైద్యం ద్వారా ఆయన రోగులకు సేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రకృతి వైద్యంలో మంతెన సత్యనారాయణరాజు సలహాలు, సూచనలు తీసుకునేందుకు.. ఏపీ ప్రభుత్వం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. అయితే ప్రభుత్వ సలహాదారుగా మంతెన సత్యనారాయణరాజు జీతభత్యాలకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. వీటి కోసం ప్రత్యేకంగా మరో జీవో తీసుకురానున్నారు.

మరోవైపు ఏపీ ప్రభుత్వం గతంలోనూ వివిధ రంగాలకు చెందిన పలువురిని సలహాదారులుగా నియమించుకుంది. ఈ క్రమంలోనే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును కూడా సలహాదారుడిగా నియమించుకుంది. 2024 నవంబర్ నెలలో చాగంటి కోటేశ్వరరావును నైతిక విలువల సలహాదారుగా కేబినెట్ హోదాతో ఏపీ ప్రభుత్వం నియమించుకుంది. విద్యార్థులలో నైతిక విలువను పెంపొందించాల్సిన గురుతర బాధ్యతను అప్పగించింది.

అనంతరం చాగంటి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రత్యేక పుస్తకాలను కూడా ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చింది. పెద్దల పట్ల గౌరవం, సంఘం పట్ల బాధ్యత, క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పేలా ఈ పుస్తకాలను తయారు చేశారు. విలువల విద్య పేరుతో తయారు చేసిన ఈ పుస్తకాలను ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులక వరకూ అందజేశారు.



**అచ్చంపేట క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు** పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం మిట్టపాలెం గ్రామంలో నిన్న రాత్రి 11:15 ప్రాంతమున బత్తులనరసింహారావు అనే వ్యక్తి ఒక ఎకరం గల వరిగడ్డి వాము ప్రమాదూశాత్తు అగ్ని అంటుకొని వరిగడ్డి మొత్తం 20 వేల రూపాయలు ఖరీదు గడ్డి తగలబడింది వెంటనే ఫైర్ సిబ్బంది రావడంతో మంటలు అదుపు చేయడం జరిగింది

## పిల్లి మాణిక్యరావుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా పిల్లి మాణిక్యరావుకి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, అమరావతి నాయకులు జి. కిరణ్, నరేష్ స్టాలిన్, బాలయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ప్రవీణ్ కి కృతజ్ఞతలు తెలిపిన బాలయ్య





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా తన నియామకానికి సహకరించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ని ఎస్సీ నాయకులతో కలిసి కృతజ్ఞతలు తెలిపిన పెదకూరపాడు మండలం జలాలపురం గ్రామానికి చెందిన పాటిబండ్ల బాలయ్య. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ పల్నాడు జిల్లా కార్యదర్శి అర్తి మల్ల రమేష్, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, నీటి సంఘం అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, జలాలపురం తెలుగుదేశం గ్రామ పార్టీ నాయకులు సరిపూడి గోపి, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు మైనార్టీ నేత షేక్ ముంతాజ్, సీనియర్ ఎస్సీ నాయకులు పాటిబండ్ల యోహాను, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల వద్దకు ప్రవీణ్ సూపర్ హిట్






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమం పెదకూరపాడు నియోజకవర్గంలో సూపర్ హిట్ గా విజయ పదంలో దూసుకుపోతుంది ఎమ్మెల్యే ఆనాడు ఇచ్చిన మాట తప్పకుండా అన్ని గ్రామాలు తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ అక్కడక్కడ అధికారుల సమక్షంలో పరిష్కారం చూపిస్తూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్నారు ఒక మంచి ఎమ్మెల్యేగా పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీర్చిదిద్దుతున్నారు సోమవారం ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమాన్ని 25వ రోజు అమరావతి మండలం మల్లాది గ్రామంలో నిర్వహించారు పెదకూరపాడు శాసనసభ్యులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . ఈ సందర్భంగాప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులను స్పాట్లోనే ఆదేశిస్తున్నారు .గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు గట్టిగా చెబుతున్నారు. గ్రామ సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జానీ , ఎమ్మార్వో మీసాల డానియల్, ఎంపీడీవో టీ. పార్వతి, సచివాలయ హెడ్ టీ.రాజబాబు మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, మల్లాది గ్రామ సీనియర్ నాయకులు సదాశివరావు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పెదకూరపాడు నియోజకవర్గంలోని సమస్యలను చంద్రబాబుకు వివరించిన ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి " ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు - 100గ్రామాలు" కార్యక్రమం గురించి వివరించి, నియోజకవర్గంలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ చంద్రబాబు గారు సానుకూలంగా స్పందించారన్నారు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తారన్నారని చెప్పారు ఎమ్మెల్యే.

## 72వ సీనియర్ మహిళల కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా : రాష్ట్ర స్థాయి పోటీల్లో గుంటూరు జిల్లా పేరు నిలబెట్టాలి అని అభినందనలు తెలిపిన రాయపాటి అమృతరావు గుంటూరు జిల్లాలో మహిళల కబడ్డీకి సంబంధించి కీలకమైన కార్యక్రమం సోమవారం జరిగింది. వచ్చే నెల 2, 3, 4 తేదీలలో నిర్వహించనున్న 72వ సీనియర్ మహిళల కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు గుంటూరు జిల్లా జట్టు ఎంపికను 29 డిసెంబర్ 2025 న నారాకోడూర్‌లోని సెయింట్ మెరీస్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించారు.

ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 48 మంది మహిళా క్రీడాకారిణులు హాజరుకాగా, వారి ప్రతిభను పరిశీలించిన అనంతరం 14 మందిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. క్రీడా నైపుణ్యం, శారీరక సామర్థ్యం, ఆటపై అవగాహన ఆధారంగా ఎంపికలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు ఎంపికైన క్రీడాకారిణులను అభినందించారు. మహిళలు క్రీడల్లో ముందుకు రావడం సమాజానికి శుభసూచకమని ఆయన పేర్కొంటూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో గుంటూరు జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ జిల్లా జట్టు ఎంపిక కార్యక్రమం గుంటూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కె. మహేష్, కార్యదర్శి అజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నేలటూరి దాసు, జిల్లా కోచ్ మనోహర్ , పర్యవేక్షణ నిర్వహించారు. ఎంపికైన జట్టు రాష్ట్ర స్థాయి పోటీల్లో సమర్థవంతమైన ప్రదర్శన ఇవ్వాలని, మహిళల కబడ్డీకి జిల్లాలో మరింత గుర్తింపు తీసుకురావాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన చీరాల ఎమ్మెల్యే





క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల: చీరాల మండలం బుర్లవారిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సోమవారం గ్రామంలోని నూతన పంచాయతీ భవనం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సీసీ రోడ్ల నిర్మాణాలకు ఆయన కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు రూ. 55 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ పాలన మరింత బలోపేతం చేసే దిశగా రూ. 35 లక్షలతో నూతన పంచాయతీ భవనం, అంతర్గత రవాణా సౌకర్యాల మెరుగుదలకు రూ. 33 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించనున్నట్లు వెల్లడించారు. మొత్తం రూ. 1.23 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయని, బుర్లవారిపాలెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, బుర్రవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ల రాంబాబు , ఎంపీడీవో విజయ శ్రీ ,%జీజు% రామచంద్రుడు , %ూవీజ% చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వ్యాపారవేత్త సిద్ధిబుచ్చేశ్వరరావు , చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్,బుర్ల వెంకటరావు , బొంత గొర్ల రాధా కొమ్మనబోయిన రజిని , భాను వివిధ హోదాలో ఉన్న నాయకులు కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాన్స్‌జెండర్లకు పారిశుద్ధ్య కార్మికులుగా ఉద్యోగాలు,,,,




డిసెంబర్ 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్): సామాజిక సమ్మిళితం, సమానత్వ సాధన దిశగా విశాఖపట్నం ఒక గొప్ప ముందడుగు వేసింది. సమాజంలో వివక్షకు గురవుతున్న ట్రాన్స్‌జెండర్లకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అండగా నిలించింది. ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన జీవనోపాధిని కల్పించేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ట్రాన్స్‌జెండర్ల జీవితాలలో మంచి మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పొరుగు సేవల వ్యవస్థ ద్వారా ట్రాన్స్‌జెండర్లకు జీవీఎంసీలో పారిశు

4లో

## ఆమంచిని కలిసిన బోండా ఉమా



క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ పందిళ్ళపల్లి: వేటపాలెం మండలం పందిళ్ళపల్లి లోని తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను చీరాల పర్యటనకు విచ్చేసిన విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమా స్నేహపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు చర్చించారు. రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న మార్పులు, ప్రజాసమస్యలపై సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించినట్లు సమాచారం. ఈ సమావేశంలో వేటపాలెం మండలం నాయకులు, మాజీ ఎంపీపీ బండ్ల బాబు, ఆమంచి యూత్ కాపు, వేటపాలెం వెంకటేశ్వర స్వామి గుడి యూత్, నాయకులు పాల్గొన్నారు ఈ భేటీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంసమైంది.

## చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన మిర్చి యార్డ్ చైర్మన్ కుర్ర



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సచివాలయం : గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తో కలిసి కృతజ్ఞతలు తెలిపిన కుర్రా అప్పారావు సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పదవికి ఉన్న తేవాలని రైతులకు న్యాయం చేయాలని అప్పారావుకి సూచించారు

## మొబైల్స్ రికవరీ మరియు పంపిణీ -బాపట్ల జిల్లా ఎస్పీ






క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ బాపట్ల: సోమవారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో బాపట్ల జిల్లా పరిధిలోని 373 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి, బాధితులకు జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాపట్ల జిల్లా లో మొబైల్ రికవరి విధానంను చేపట్టి బాధితులకు పోలీసులు అండగా నిలుస్తున్నారన్నారు. అనంతరం బాధితులకు రికవరి చేసిన పోన్లను పంపిణీ చేశారు. రికవరీకి కృషి చేసిన సిబ్బందినీ ఎస్పీ బి ఉమామహేశ్వర్ సర్టిఫికెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని డీఎస్పీలు,సి ఐ లు,యస్ ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు....

## సీఎం చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే ప్రవీణ్ తో కలిసి కృతజ్ఞతలు తెలిపిన జాన్ సైద



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా షేక్ జాని సైదా అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి షేక్ జాని సైద హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే ప్రవీణ్ కూడా ఉన్నారు.

పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా షేక్ జానీ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా సమన్వయంతో పనిచేసి పల్నాడు జిల్లాలో టీడీపీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## వైసిపి నాయకుడి భూ దోపిడీపై చర్యలేవి? రెవెన్యూ అధికారులపై మాజీ బిజెపి ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ ఫైర్!




**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** ప్రభుత్వ భూములను అడ్డంగా దోచుకుంటూ, ప్రభుత్వానికే పంగనామం పెట్టిన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని పల్నాడు జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ ధ్వజమెత్తారు. ఆదివారం వినుకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు.

రూ. 86 లక్షల ప్రభుత్వ ధనం లూటీ!

1995లో వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి శివారు జాలపాలెం పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 113/3లో 10.20 ఎకరాల భూమిని 'మూల్పురి ఆగ్రోటెక్' (కృష్ణా జిల్లా) వారికి డాక్యుమెంట్ నెంబర్ 2918/95 ద్వారా రిజిస్టర్ చేయడం జరిగిందని రమేష్ వివరించారు. అయితే, ఇదే భూమికి సంబంధించి సర్వే నెంబర్ 60/17-1%ూ%లోని కొంత భాగంతో కలిపి మొత్తం 4.83 ఎకరాల భూమిని, 2020లో జగనన్న కాలనీల పేరుతో ఎకరా రూ. 18 లక్షల చొప్పున సుమారు రూ. 86 లక్షలకు వైసిపి నాయకులు ప్రభుత్వానికే విక్రయించి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు.

ఫిర్యాదు చేసినా కదలని యంత్రాంగం

ఈ అక్రమాలపై సెప్టెంబర్ 2న సిసిఎల్ఏ స్పెషల్ సెక్రటరీ విజయలక్ష్మికి, అలాగే పల్నాడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు రమేష్ తెలిపారు. "పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు హడావిడి చేసిన రెవెన్యూ అధికారులు, నా దగ్గర ఉన్న ఆధారాలు తీసుకున్నారే తప్ప ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే.. లోకాయుక్తలో ఎంక్వైరీ జరుగుతోందని సాకులు చెబుతున్నారు. అసలు లోకాయుక్త విచారణకు, రెవెన్యూ శాఖ తీసుకోవాల్సిన తక్షణ చర్యలకు సంబంధం ఏమిటి?" అని ఆయన ప్రశ్నించారు.

15 రోజుల్లో చర్యలు తీసుకోకుంటే ఆందోళన

ఫిర్యాదు కాపీలను నిందితులకే అందిస్తూ రెవెన్యూ అధికారులు వారికి సహకరిస్తున్నారని రమేష్ మండిపడ్డారు. ఈ వ్యవహారంపై స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గారికి కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే 15 రోజుల్లో సదరు వైసిపి నాయకుడిపై మరియు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే, రాష్ట్ర బిజెపి నాయకత్వ అనుమతితో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## మెప్మా పీడీగా ఆనంద సత్యాపాల్ బాధ్యతల స్వీకరణ



**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టణ మెప్మా పిడిగా సోమవారం సాయంత్రం ఆనంద సత్యపాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆనంద సత్యపాల్ క్రైమ్ కౌంటర్ తో ప్రత్యేకంగా మాట్లాడుతూ ఒంగోలులో మెప్మా సంఘాల బలోపేతానికి తగు చర్యలు తీసుకుంటానని చెప్పారు. మెప్మా ద్వారా మహిళలు ఆర్థిక ఎదుగుదలకు పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు. సంఘాలలోని మహిళలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఆర్థిక అభివృద్ధి, ఎదుగుదల వంటి వాటిపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని పిడి ఆనందసత్యపాల్ తెలియజేశారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా నిర్విరామంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మెప్మా అభివృద్ధి తన లక్ష్యమని చెప్పారు.

---

ద్య కార్మికులుగా నియమించారు. విశాఖ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 20 మంది ట్రాన్స్‌జెండర్లకు తాజాగా నియామక పత్రాలను అందజేశారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీలా శ్రీనివాసరావు, విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రాన్స్‌జెండర్లకు నియామక పత్రాలను అందించారు. ఈ నిర్ణయం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు కేవలం ఉపాధి మాత్రమే కాకుండా, సమాజంలో తలెత్తుకుని బతికే గౌరవం, ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తుందని అధికారులు చెప్తున్నారు. ట్రాన్స్‌జెండర్లను కేవలం యాచకులుగా చూడకుండా, వారిని సమాజంలో భాగస్వామ్యం చేయాలనేది ప్రభుత్వ సంకల్పమని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు చెప్పుకొచ్చారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించినట్లు తెలిపారు.

'గంభీర్ ముందు నువ్వు రంజీ టీమ్‌కి కోచ్‌గా చెయ్.. ఆ తర్వాతే టెస్టుకు ఫిట్ అవుతావు '.. ఇంగ్లండ్ మాజీ ఆసక్తికర వ్యాఖ్యలుమరోవైపు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా ట్రాన్స్‌జెండర్లు నేరాల వైపు మళ్లకుండా సక్రమమైన మార్గంలో రాణించే అవకాశం ఉందని సీపీ శంఖబ్రత బాగ్చీ అభిప్రాయపడ్డారు. మరోవైపు జీవీఎంసీ తీసుకున్న నిర్ణయంపై ట్రాన్స్‌జెండర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో సమాజం తమను చూసే దృక్పథం మారుతుందని, కష్టపడి పనిచేసి నగరాన్ని శుభ్రంగా ఉంచడంలో భాగస్వాములవుతామని నియామకపత్రాలు అందుకున్న ట్రాన్స్ జెండర్లు చెప్తున్నారు.

మరోవైపు జీవీఎంసీ ఇలాంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడాన్ని నివారించేందుకు.. అలాంటి ప్రాంతాలను శుభ్రం చేసి ముగ్గులు పెట్టే కార్యక్రమం కూడా ప్రారంభించింది. దీనికి మంచి స్పందన వస్తూ ఉండటంతో విశాఖ మొత్తం విస్తరించే ఆలోచనలో ఉంది.

## టిడ్కో ఇళ్ల సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద రూ. 2.85 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 %ఖ%వ సబ్ స్టేషన్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సోమవారం శంకుస్థాపన చేశారు. జీవీ మాట్లాడుతూ కొత్త సబ్-స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల టిడ్కో ఇళ్ల విద్యుత్ సౌకర్యం, పరిసర ప్రాంతాల్లో లో-వోల్టేజ్ సమస్యలు తొలగి, నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. టిడ్కో నివాసితుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ఇక్కడే ఒక ఆసుపత్రిని నిర్మించనున్నట్లు వెల్లడించారు. పిల్లల చదువుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా, కాలనీ సమీపంలోనే అత్యాధునిక వసతులతో కూడిన పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు, నాయకులు విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల మాజీ కౌన్సిలర్ కొండూరు లెనిన్ బాబు ఆకస్మిక మృతి



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కొండూరు లెనిన్ బాబు సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన కుమార్తె నెల్లూరు వద్ద ఉద్యోగం చేస్తుండగా వదిలిపెట్టేందుకు సోమవారం ఇంటి నుండి కారులో బయలుదేరారు.నెల్లూరు సమీపంలోకి వెళ్లగానే అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు తెలుస్తుంది.లెనిన్ బాబు పట్టణంలోని 6వ వార్డుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండుసార్లు కౌన్సిలర్ గా పనిచేశారు.లెనిన్ బాబు మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుదూర ప్రాంతంలో ఉన్నప్పటికి ఫోన్లో కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి విషయం తెలుసుకుని తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

లెనిన్ బాబు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు తెలిపారు.

లెనిన్ బాబు కౌన్సిలర్ పనిచేసినప్పుడు 6వ వార్డు లో అనేక అభివృద్ధి పనులు చేయించారని,అంతేకాక పేద ప్రజల తరపున నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం లెనిన్ బాబు కృషి చేసే వారని గుర్తు చేశారు.లెనిన్ బాబు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు కేశవరెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

రేపు జరిగే అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలుస్తుంది.లెనిన్ బాబు మరణ వార్త తెలుసుకున్న స్నేహితులు,శ్రేయోభిలాషులు, పిడబ్ల్యుడి కాలనీవాసులు వారి బాధను వ్యక్తం చేస్తున్నారు.

## రంగనాథస్వామి ఆలయ సెట్టింగులో కొలువుదీరిన ఉత్సవర్లు

**క్రైం కౌంటర్ న్యూస్** తిరుమల, డిసెంబరు29: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో సోమవారం అర్ధరాత్రి 1.30 గంటల నుంచి దర్శనాలు ప్రారంభించారు. సోమవారం రాత్రి 10.30లోపే దర్శనాలను పూర్తిచేసి.. ఏకాంతసేవ నిర్వహించి 11.30 గంటలకు ఆలయ తలుపులు మూసివేశారు. తిరిగి, అర్ధరాత్రి 12.05 గంటల తర్వాత వైకుంఠద్వారాలను తెరిచి కైంకర్యాల అనంతరం దర్శనానికి అనుమతించారు. జనవరి 8వ తేదీ వరకు జరిగే ఈ వేడుకకు తిరుమల క్షేత్రాన్ని పుష్ప, విద్యుత్ అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఎప్పటిలానే ఈసారి కూడా ఆలయం ముందున్న వాహన మండపం సమీపంలో 'శ్రీరంగనాథమండపం' కూడా సిద్ధం చేశారు. ఈ మండపంలో రంగనాథస్వామితో పాటు శ్రీవేంకటేశ్వరస్వామి, అష్టలక్ష్మీ, దశావతారాలను ఏర్పాటు చేశారు. వివిధ రకాల పండ్లు, కూరగాయాలు, పుష్పాలతో రంగనాథస్వామి ఆలయ సెట్టింగ్ వేశారు. మంగళవారం వేకువజాము వీఐపీ బ్రేక్ ముగిశాక స్లాట్ల వారీగా భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. వీరికి శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రాంతాల వద్ద ఎంట్రీ గేట్లను ఉంచారు. టోకెన్లు ఉన్న వారికే తొలి మూడురోజులు దర్శనం ఉంటుందని టీటీడీ భారీ స్థాయిలో ప్రచారం చేయడంతో పాటు సోషల్ మీడియా, సెలబ్రెటీలతో ప్రచారం చేయించారు. దీంతో వైకుంఠ ఏకాదశి ముందురోజు వచ్చే భక్తుల రద్దీ ఈసారి కనిపించలేదు. దాదాపు 90 శాతం మంది టోకెన్లు ఉన్నవారే తిరుమల చేరుకున్నారు. వైకుంఠ ఏకాదశిన ఉదయం 9 నుంచి 10 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి స్వర్ణరథంపై మాడవీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ద్వాదశి సందర్భంగా బుధవారం ఉదయం చక్రస్నానం జరుగుతుంది. ప్రత్యేక దర్శనాలన్నీ రద్దు: వైకుంఠద్వార దర్శనాల సందర్భంగా మంగళవారం నుంచి పది రోజులపాటు ప్రత్యేక దర్శనాలన్నీ రద్దు కానున్నాయి. తొలిమూడురోజులు టోకెన్లు ఉన్నవారికి, జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి దర్శనాలు మాత్రమే కొనసాగనున్నాయి.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com